క్లుప్తంగా

మంచిర్యాల సీఐగా రవీందర్

మంచిర్యాలక్రైం: మంచిర్యాల పట్టణ సీఐగా పని చేసిన ఎమ్.రాజును ఇటీవల జరిగిన సీఐల బదిలీల్లో భాగంగా మల్టీజోన్–1 ఐజీ కార్యాలయనికి అటచ్ చేస్తూ, ఈ నెల27న బదిలీ చేశారు. కాగా ఆయన స్థానంలో హైదరాబాద్ ఏసీబీ విభాగం, మల్టీ జోన్–1కు అటచ్‌గా ఉన్న 2004 బ్యాచ్‌కు చెందిన సీఐ రవీందర్‌ను మంచిర్యాల సీఐగా నియమిస్తూ గురువారం మల్టీజోన్–1 ఐజీ తరుణ్‌జోషి ఉత్తర్వులు జారీ చేశారు. మంచిర్యాల సీఐగా పనిచేసిన రాజు 2023ఫిబ్రవరి 14నా బాధ్యతలు తీసుకొని, ఏడాదిపాటు శాంతి భద్రతల పరిరక్షణకు తనదైన ముద్ర వేసుకొని ఉన్నతాధికారుల, పట్టణ ప్రజ ల మన్ననలు పొందారు. ఎస్‌పీ రవీందర్ గతంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎస్సైగా కాసిపేట, దేవాపూర్, సీఐగా కాగజ్‌నగర్ రూరల్, బెల్లంపెల్లి రూరల్, విజిలెన్స్, ఏసీబీ విభాగంలో పనిచేశారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు



అవగాహన కల్పిస్తున్న ఏఎంవీఐ

చెన్నూర్: మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని ఏఎంవీఐ శ్రీకాంత్ అ న్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా గురువారం స్థానిక కొత్త బస్టాండ్ ఆటో డ్రై వర్లు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సామర్థ్యానికి మించి ప్రయాణికులను తీసుకొని వెళ్లవద్దన్నారు. అతివే గం, అజాగ్రత్తగా వాహనా లు నడిపి ప్రాణాలు పోగొట్టుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో డ్రైవర్లు పాల్గొన్నారు.

కుక్ పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

నెన్నెల: స్థానిక కస్తూరిబాగాంధీ పాఠశాలలో అసిస్టెంట్ కుక్ పోస్టుకు మహిళలు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 7వ తరగతి పాసై ఉండాలని, వారి వయస్సు 18నుంచి 45సంవత్సరాల లోపు ఉండాలన్నారు. ఫిబ్రవరి 5వ తేదీలోపు స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

సమ్మె నోటీసు అందజేత



నోటీసు ఇస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

జన్నారం: ఈ నెల 16న నిర్వహించే దేశవ్యాప్త కార్మికుల సమ్మెలో భాగంగా జన్నారం మండల మధ్యాహ్న భోజన కార్మికులు కూడా పాల్గొననున్నట్లు సీఐటీయూ మండల కార్యదర్శి బుచ్చయ్య తెలిపారు. ఈ మేరకు గురువారం ఎంఈవోకు స మ్మె నోటీసు అందజేశారు. 16న నిర్వహించే గ్రామీ ణ భారత్ బంద్ కార్యక్రమానికి మద్దతుగా, అన్ని గ్రామాల మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మెలో పాల్గొనాలని బుచ్చన్న కోరారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ అధ్యక్షురాలు సేపూరి లక్ష్మి, కోశాధికారి అయిలవేని గౌరి, సీఐటీయూ కన్వీనర్ అంబటి లక్ష్మణ్ పాల్గొన్నారు.

లెక్చరర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

చెన్నూర్: తెలంగాణ ప్రభుత్వ లెక్చరర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను చెన్నూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో డీఐఈవో శైలజ గురువారం విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రమేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్, సెక్రెటరీ శ్రీకాంత్, కోశాధికారి స్వామి, మహిళా సెక్రెటరీ కవిత, చెన్నూర్, జైపూర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు నాగచందర్, విజిత్, వీరాస్వామి పాల్గొన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల...

మంచిర్యాలటౌన్: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల ఐక్యవేదిక క్యాలెండర్‌ను జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో గురువారం ఉద్యోగులు ఆవిష్కరించారు. కా ర్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షుడు అల్లాడి శ్రీ నివాస్, ప్రధాన కార్యదర్శి డోబె జగదీశ్, కన్వీ నర్ తొగరు ప్రభాకర్, కోశాధికారి గుండేటి నాందేవ్, కో కన్వీనర్ మల్లారపు రమేశ్, గౌర వ సలహాదారులు బుక్క వెంకటేశ్వర్, గద్దమీ ది రామమూర్తి, ప్రతినిధులు జి.శంకర్, సత్త య్య, పి.శంకర్, బి.సుశీల, ఏ.వేణు, బి.పద్మ, ఎం.వెంకటేశ్, ఎల్.సునిల్, పి.సుధాకర్, పద్మ, భారతి, రాజానందం పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

- అభినందించిన ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు



లక్సెట్టిపేట: ప్రతిభ కనబర్చిన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

లక్సెట్టిపేట: స్థానిక గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థులు క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గఫార్ తెలిపారు. జనవరి 31వ తేదీన నస్పూర్ పట్టణంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాఠశాలకు చెందిన సింధు, ఎల్లవ్వ, శశిరేఖ, నాగేశ్వరి, మంజు, నందిని, రాజేశ్వరి, రక్షిత, అశ్విని, అనూష, వైశాలి విద్యార్థులు పలు క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. ఆ విద్యార్థులు త్వరలో నిర్వహించే రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో పాల్గొంటారన్నారు. క్రీడాకారులను జిల్లా గిరిజన క్రీడా అధికారి జీవరత్నం, సిబ్బంది అభినందించారు.

మహాత్మా జ్యోతిబాపూలే విద్యార్థులు..

మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థులు క్రీడాపోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ గౌతంరెడ్డి తెలిపారు. జనవరి 31వ తేదీన నస్పూర్ పట్టణంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీల్లో పాఠశాలకు చెందిన క్రీడాకారులు రిత్విక్, అఖిల్, రిషిక్, సిద్ధార్థ, అన్వేష్‌లు ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 10వ తేదీన బద్రాద్రి కొత్తగూడెంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. క్రీడాకారులను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

సబ్ జూనియర్ అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభ

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మంచిర్యాల జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరి 31వ తేదీన నస్పూర్‌లోని సాధన పాఠశాలలో జరిగిన సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్–2024పోటీల్లో హాజీపూర్ మండలం గుడిపేట మౌంట్ కార్మల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభతో రాణించి విజేతలుగా నిలిచారు. పోటీల్లో భాగంగా అండర్–10 విభాగంలో నిర్వహించిన 100, 300మీటర్ల విభాగాల్లో సీహెచ్.మధువర్షిత(ద్వితీయ–రజత పతకం), 400మీటర్ల పరుగు పందెంలో ఎం.డీ.రబియా, సీహెచ్.మధువర్షిత(ద్వితీయ–రజత పతకం) విజయం సాధించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులతో పాటు పీఈటీ ఆర్.నరేందర్‌లను పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ఆల్ఫీ, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.



అథ్లెటిక్స్ విజేతలతో సిస్టర్ ఆల్ఫీ, పీఈటీ నరేందర్

చెన్నూర్: పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు మంచిర్యాలలో జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ అండర్, 10,12, 14 విభాగాల్లో పలువురు విద్యార్థులు పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ కేవీఎం ప్రకాశ్‌రావు తెలిపారు. లాంగ్ జంప్‌లో బి.శ్రావణ్‌కుమార్ ప్రథమ, షాట్‌ఫుట్‌లో అఖిల్ తేజ ప్రథమ, 400మీటర్ల పరుగుపందెంలో రిషిత్ ద్వితీయ, 600మీటర్ల పరుగుపందెంలో రిత్విక్ ద్వితీయ స్థానాల్లో గెలుపొందారని తెలిపారు. పోటీల్లో 32పతకాలు సాధించి ఓవరల్ చాంపియన్ షిప్ కైవసం చేసుకున్నట్లు పేర్కొన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు నరేశ్, అశోక్‌కుమార్, పీఈటీ విజయ్‌కుమార్ అభినందించారు.



గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

విద్యార్థినులకు రక్తహీనత పరీక్షలు

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలోని విద్యార్థినులకు గురువారం రక్తహీనత పరీక్షలను ఆర్‌బీఎస్‌కే జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్.అనిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిత మాట్లాడుతూ.. ఎనిమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా అన్ని విద్యాసంస్థల్లోని విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. మొత్తం 199మంది విద్యార్థినులకు పరీక్షలు చేయగా, అందులో 34మంది రక్తహీనతతో బాధపడుతున్నట్లు గుర్తించామని, అందులో 12మందిని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రెఫర్ చేసి, మిగితా వారికి ట్యాబ్లెట్లను మింగించినట్లు డాక్టర్ అనిత తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శైలజ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



పరీక్షలు చేయిస్తున్న జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ అనిత

క్రీడల్లో బంగారు పతకం



అరుణను అభినందిస్తున్న అధ్యాపక బృందం

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాలలో ఎమ్మెస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న కె.అరుణ చెస్‌పోటీల్లో బంగారు పతకాన్ని సా ధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి.సుమతి తెలి పారు. గత నెల 27వ తేదీ నుంచి 30 వరకు ఘట్కేసర్‌లో జరిగిన ఏడవ రాష్ట్రస్థాయి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాలల క్రీడా పోటీల్లో చెస్‌లో ప్రథమంగా నిలిచి బంగారు పతకాన్ని సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ కె.శివలీల, ఫిజికల్ డైరక్టర్ డాక్టర్ ఎన్.పద్మ బృందం అభినందించారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

దండేపల్లి: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మంచిర్యాల మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాహుల్ అన్నారు. మండలంలోని లింగాపూర్ ఆదర్శ పాఠశాలలో దండేపల్లి ఎస్సై ప్రసాద్‌తో కలిసి, ఇంటర్మీడియెట్ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై గురువారం అవగాహన కల్పించారు. 18సంవత్సరాలు నిండి, డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాతే వాహనం నడపాలన్నారు. అతివేగం ప్రాణాలకు ముప్పని చెప్పారు. అనంతరం విద్యార్థులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనీల, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎంవీఐ, ఎస్సై

రైతు సమస్యలపై పోరాటం

దండేపల్లి: తెలంగాణ రైతాంగాన్ని సంఘటితం చేసి, వారి సమస్యలపై పోరాటం చేస్తామని భారతీయ కిసాన్ సంఘ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గుంటక సత్యనారాయణ రెడ్డి అన్నారు. మండలంలోని నాగసముద్రంలో భారతీయ కిసాన్ సంఘ్‌లో రైతు సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం ప్రారంభించారు. వ్యవసాయం పరంగా రైతులు ఎదుర్కొనే ఎరువులు, విత్తనాలు, సాగునీరు, విద్యుత్ తదితర సమస్యలపై కిసాన్ సంఘ్ అండగా ఉండి పోరాడుతుందన్నారు. అనంతరం పలువురు రైతులకు సంఘ్ సభ్యత్వాన్ని అందించారు. కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ దండేపల్లి మండల బాధ్యులు గుండారపు లచ్చన్న, రైతునాయకులు అత్తె రామన్న, కత్తి దుర్గయ్య, కోవ భగవంత్‌రావ్, బోడకుంట సుభాష్, గాంతుల తిరుపతి, ఆత్రం లక్ష్మి, శాతరాసి లచ్చవ్వ తదితరులు పాల్గొన్నారు.



రైతుకు సభ్యత్వం అందజేస్తున్న సత్యనారాయణ

జాతరను విజయవంతం చేయండి

కాసిపేట: మండలంలోని వెంకటపూర్ గ్రామపంచాయతీ కుర్రెఘడ్‌లో ఈ నెల 9, 10, 11తేదీల్లో ఆదివాసీలు ఘనంగా నిర్వహించే కుపర్ లింగుస్వామి జాతరను విజయవంతం చేయాల్సిందిగా నిర్వాహకులు కోరారు. ఆలయంలో గురుస్వామి కుర్సింగ భూదేశాష్‌స్వామి ఆధ్వర్యంలో గురువారం జాతర నిర్వహణపై అత్యవసర సమావేశం నిర్వహించా రు. ఏటా ఘనంగా నిర్వహించే జాతరకు మండలంలోని గ్రామాలతో పాటు ఇతర మండలాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారని, గ్రామపటేల్‌లు, పెద్దలు, అ న్ని ఆదివాసీ కుల సంఘాల నాయకులు, ఉ ద్యోగ సంఘాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు, స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. మండలంలోని ఆదివాసీ సంఘాల నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

కిష్టంపేటలో గ్రామ అభియాన్

చెన్నూర్‌రూరల్: మండలంలోని కిష్టంపేటలో బీజేపీ మండల అధ్యక్షుడు మోర్ల శంకర్ ఆధ్వర్యంలో మండల బీజేపీ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి మండల కమిటీని ఎన్నుకున్నా రు. గ్రామ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.

రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంకు ద్వారా ఆర్థిక సాయం

మంచిర్యాలటౌన్: జిల్లాలోని జైపూర్ మండలం శెట్‌పల్లి గ్రామానికి చెందిన తుంగపిండి కృష్ణ తలసేమియా వ్యాధితో మృతి చెందగా, మృతుడి అక్కాచెల్లెళ్లు సుభద్ర, మౌనికలకు గురువారం రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు, బ్లడ్‌బ్యాంక్ సిబ్బంది ఆర్థిక సాయం అందించారు. రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇద్దరు అక్కాచెల్లెల్లకు హెచ్‌పీఎల్‌సీ టెస్టులను నిర్వహించి, బ్లడ్‌బ్యాంక్ సిబ్బంది ఆర్థికసాయం అందించారు.

ఎన్‌వైకేఎస్ అడ్వైజరీ బోర్డు మెంబర్ ఎంపిక

మంచిర్యాలటౌన్: నెహ్రూ యువజన కేంద్ర సంఘటన మంచిర్యాల జిల్లా అడ్వైజరీ బోర్డు మెంబరుగా జిల్లా కేంద్రానికి చెందిన పల్లి రాకేశ్‌ను నియమిస్తూ మినిస్ట్రీ ఆఫ్ స్పోర్ట్స్ అండ్ యూత్ అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఉత్తర్వులను జారీ చేసింది. ఈ సందర్భంగా పల్లి రాకేశ్ మాట్లాడుతూ.. తనకు అడ్వైజరీ బోర్డు మెంబరుగా నియమించినందుకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లికి కృతజ్ఞతలు తెలిపారు.

అడ్వైజరీ బోర్డు సభ్యుడికి సన్మానం

చెన్నూర్: పట్టణానికి చెందిన బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎతం శివకృష్ణను నెహ్రూ కేంద్రం అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా నియమించినందుకు గురువారం చెన్నూర్‌లో బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ పెద్దపల్లి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వెంకటేశ్వర్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రాపర్తి వెంకటేశ్వర్, పట్టణ అధ్యక్షులు వంశీగౌడ్, దళితమోర్చ నాయకులు రాజు, మధుకర్, రమేశ్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఇంద్రవెల్లి సభకు తరలిరావాలి

భీమారం: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో శుక్రవారం నిర్వహించే సీఎం రేవంత్ సభకు మండలం నుంచి అధికసంఖ్యలో కార్యకర్తలు తరలిరావాలని మండల కాంగ్రెస్ నాయకులు పాడేటి రవి, బుక్యా లక్ష్మణ్ గురువారం కోరారు. సభను విజయవంతం చేయాలన్నారు.

వరినాట్లపై రైతులకు అవగాహన

కోటపల్లి: కొల్లూర్, దేవులవాడ గ్రామాల్లో గురువారం ఏవో మహేందర్ వరి క్షేత్రాలను సందర్శించి నాట్లపై రైతులకు అవగాహన కల్పించారు. చలి తీవ్రత పెరిగినందు వల్ల నాటు వేసిన నాలుగైదు రోజులకు ఒకసారి పొలం ఆరబెడుతూ నీరు పెట్టాలన్నారు. జింక్‌లోపం, కాండం తొలిచే పురుగు యూరియా వాడకం, కార్బోఫ్యూరాన్ గుళికలు రసాయనాలపై అవగాహన కల్పించారు. ఏఈవో శేఖర్, రైతులు పాల్గొన్నారు.

సన్మానం

దండేపల్లి: పంచాయతీ పాలకవర్గం పదవీ కాలం గురువారంతో ముగియడంతో, దండేపల్లి మండలంలోని తాళ్లపేట, కన్నెపల్లి గ్రామాల్లో సర్పంచులు కుర్సింగ కళావతి, గడికొప్పుల రజనీ, ఉపసర్పంచ్‌లు పుట్టపాక తిరుపతి, వార్డు సభ్యులను గ్రామస్తులు సత్కరించి, జ్ఞాపికలు అందించారు.

వేమనపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని సర్పంచులను ఎంపీపీ స్వర్ణలత, ఎంపీడీవో లక్ష్మయ్య ఆధ్వర్యంలో సన్మానించారు. వైస్ ఎంపీపీ ఆత్రం గణపతి, ఎంపీవో బాపురావు, తహసీల్దార్ సదానందం పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో కౌన్సిలర్ వీడియో

లక్సెట్టిపేట: మున్సిపాలిటి పరిధిలోని తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గత కొద్ది రోజుల నుంచి కనిపించకుండ పోవడంతో అతని భార్య పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేసింది. అతని స్నేహితులతో విహారయాత్రకు వెళ్లినట్లు వీడియోలో ఉంది.

‘వేతనాల బకాయిలు ఇచ్చేదాకా కొట్లాడుదే’

పాతమంచిర్యాల: కార్మికులకు రావాల్సిన కంపెనీ మూసివేత బెనిఫిట్‌లు, వేతనాల బకాయిల చెల్లింపులు జరిగే దాకా ఉద్యమాన్ని కొనసాగిస్తామని శాలీవాహన గ్రీన్ ఎనర్జీ పవర్‌ప్లాంట్ కార్మికులు పేర్కొన్నారు. కాగా కార్మికులు చేస్తున్న నిరాహార దీక్ష గురువారం రెండో రోజుకు చేరింది.

‘పాఠశాలకు అనుమతి ఇవ్వొద్దు’

లక్సెట్టిపేట: మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఓ ప్రైవేటు పాఠశాలకు అనుమతులు ఇవ్వొద్దని ఐక్య విద్యార్థి సంఘం నాయకులు జమ్మిడి గోపాల్ అన్నారు. ఐబీ ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నూతనంగా సినిమా థియేటర్ పక్కన ప్రైవేటు పాఠశాలను నిర్మిస్తున్నారని, ఆ పాఠశాల వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారన్నారు. సంబంధిత అధికారులు పట్టించుకుని పాఠశాలకు అనుమతులు ఇవ్వొద్దని డిమాండ్ చేశారు.

సీసీ కెమెరాలు ప్రారంభం

కాసిపేట: మండలంలోని పెద్దనపల్లి గ్రామపంచాయతీ న్యూకాలనీలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గురువారం కాసిపేట ఎస్సై గంగారాం ప్రారంభించారు. ప్రతిగ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అని, ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నేరాల నియంత్రణతో పాటు దొంగతనాలు, నేరాలు చేసిన వారిని పట్టుకోవడం పోలీసులకు సులువవుతుందన్నారు.

సమ్మక్క జాతర ఏర్పాట్లు పరిశీలించిన జీఎం

రామకృష్ణాపూర్: సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ ఆర్కే–1ఏ గని సమీపంలో పాలవాగు ఒడ్డున నిర్వహించనున్న సమ్మక్క–సారలమ్మ జాతర ఏర్పాట్లను ఏరియా జీఎం మనోహర్ గురువారం పరిశీలించారు. సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించే జాతరకు కోల్‌బెల్ట్ ప్రాంతాలతోపాటు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని తెలిపారు. ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ నెల 21 నుంచి 24 వరకు జరిగే జాతరలో 21న సారలమ్మ, 22న సమ్మక్క గద్దెలకు చేరుకుంటారని పేర్కొన్నారు. 23న మొక్కుల అనంతరం 24న వన ప్రవేశం ఉంటుందని వివరించారు. జీఎం వెంట ఎస్‌ఓటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, ఏజీఎం ఈఅండ్‌ఎం నాగరాజు, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఆర్కే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు, ఆర్కే1ఏ మేనేజర్ జయంత్, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి అక్బర్‌అలీ, నాయకులు అంజనేయులు, సురమిల్ల వినయ్ తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న జీఎం

అవగాహనతో ఆపద నుంచి రక్షణ

బెల్లంపల్లి: విపత్తులు సంభవించినపుడు అధైర్యపడకుండా తగిన జాగ్రత్తలతో ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని వక్తలు పేర్కొన్నారు. బెల్లంపల్లి సింగరేణి కళావేదికలో ఎన్‌డీఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలో ప్రకృతి విపత్తుల సమయంలో ప్రాణాపాయం నుంచి బయటపడే విధానాలపై జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అగ్ని ప్రమాదాలు, భూకంపాలు, వరదలు, రోడ్డు ప్రమాదాలు, ఇతర విపత్తులు సంభవించినప్పుడు అవగాహనతో ఆపద నుంచి బయట పడవచ్చన్నారు. అందరూ విపత్తులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం డెమో ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ , ఏసీపీ పంతాటి సదయ్య, తహసీల్దార్ సుధాకర్, మున్సిపల్ కమిషనర్ ఆర్.భుజంగరావు, డీఏవో శ్రీనివాస్‌దేశ్‌పాండే, ఎంఈవో మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, కౌన్సిలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రాణాపాయం నుంచి కాపాడుకునే తీరును ప్రదర్శిస్తున్న దళ సిబ్బంది

రక్షణ చట్టాలపై అవగాహన

మందమర్రిరూరల్: మండల కేంద్రంలోని కస్తూరిబా, మోడల్ స్కూళ్లలో గురువారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సాధికారిక సభ్యులు హబ్ జెండర్ స్పెషలిస్ట్ మౌనిక, ఫైనాన్షియల్ లిటరసీ లిప్సిక విద్యార్థినులకు రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ‘భేటీబచావో–భేటీ పఢావో’ లింగ వివక్షత, లింగ సమానత్వం, బాల్య వివాహాల నిరోధక చట్టం, సైబర్ క్రైం, మహిళా హెల్ప్‌లైన్ తదితర విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాలల అధ్యాపక బృందం ఉన్నారు.



అవగాహన కల్పిస్తున్న సభ్యులు

టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ కిట్ల పంపిణీ

మంచిర్యాలటౌన్: కేంద్ర ప్రభుత్వ జాతీయ మేధో దివ్యాంగ వ్యక్తుల సాధికారిత సంస్థ, సమగ్ర శిక్ష మంచిర్యాల ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణలోని జిల్లా డిస్ట్రిక్ట్ సైన్స్ హాల్‌లో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్(టీఎల్ఎం) కిట్లను డీఈవో యాదయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. జిల్లాలోని ఐఈఆర్పీలు అందరూ టీఎల్ఎం కిట్ల పంపిణీ చేసిన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వాటిని ఎలా ఉపయోగించాలో విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పి, వాటిని వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శేషాద్రి మాట్లాడుతూ.. దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేకంగా సదరం క్యాంపు నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుబ్బరాయుడు మాట్లాడుతూ... టీచింగ్ లెర్నింగ్ కిట్లను సరైన పద్ధతిలో వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐఈటీ ఐడీ ప్రతినిధి ఎస్.లకన్ బాబు, జిల్లా సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు చౌదరి, సత్యనారాయణ మూర్తి, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, డీసీఈబీ సెక్రటరీ భీంరావు, జిల్లా ఐఈఆర్‌పీలు, దివ్యాంగులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కిట్లు పంపిణీ చేస్తున్న డీఈవో యాదయ్య

పోస్టర్ ఆవిష్కరణ

మంచిర్యాలటౌన్: పదో తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేసేందుకు ఎస్ఎఫ్ఐ పదో తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్షలను నిర్వహిస్తుండగా, అందుకు సంబంధించిన మోడల్ టెస్ట్ పోస్టర్‌ను గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డీఈవో యాద య్య, కో ఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి, జిల్లా కమిటీ సభ్యులు ఈదునూరి అభినవ్, రాంచరణ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటా లతో ముందుకు వెళ్తూనే, విద్యార్థులను చదువుల్లోనూ రాణించేందుకు మోడల్ టెస్టును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసే లక్ష్యంతో నిర్వహించే ఈ మోడల్ టెస్టును అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొనాలని కోరారు.

గంజాయితో పట్టుబడ్డ యువకులు

బెల్లంపల్లి: బెల్లంపల్లిలో ఇద్దరు యువకులు గంజాయితో పోలీసులకు పట్టుబడ్డారు. వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్య వివరాల ప్రకారం... హైదరాబాద్ – చంద్రపూర్ జాతీయ రహదారి కన్నాల హనుమాన్ జంక్షన్ వద్ద పోలీసులు గురువారం రాత్రి వాహనాల తనిఖీ చేపట్టారు. స్కూటీపై వచ్చిన ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా కనిపించడంతో వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. ఆ డిక్కీలో 950 గ్రాముల గంజాయి పట్టుబడింది. గంజాయిని తీసుకెళ్తున్న పైడిమల్ల పృథ్వీరాజ్ (పోస్ట్ ఆఫీస్ బస్తీ), రామ్ శ్రీ మిత్ర(టేకుల బస్తీ) యువకులను వెంటనే అదుపులోకి తీసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌హెచ్‌వో దేవయ్య

ఇంద్రవెల్లి సభ ఏర్పాట్ల పరిశీలన

మంచిర్యాలటౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటిసారిగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లికి సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం రానున్నారు. ఈ నేపథ్యంలో సభ ఏర్పాట్లను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు గురువారం పరిశీలించారు. సీఎం సభకు వచ్చే ప్రజలతోపాటు, సభ ప్రాంగణం ఏర్పాట్లను మంచిర్యాల కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు.

బహిరంగ సభ విజయవంతం చేయాలి

మందమర్రిరూరల్: సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి కోరారు. పట్టణంలో గురువారం మాట్లాడారు. సభకు సీఎంతోపాటు మంత్రుల హాజరవుతారని తెలిపారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు కొమురయ్య ఉన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

మంచిర్యాలటౌన్: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బెల్లంపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వంశీరెడ్డి కుటుంబ సభ్యులను గురువారం చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ పరామర్శించారు. మంచిర్యాల పట్టణంలోని వంశీరెడ్డి తల్లి పద్మారెడ్డితో పాటు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.